# ఎస్సీ కార్పొరేషన్ లోన్ పేరుతో భూమి రిజిస్ట్రేషన్ మోసం..?

## జిల్లా అధికారులకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి

కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన చెవుల శ్యామయ్య కుటుంబానికి చెందిన భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఇప్పిస్తామని నమ్మించి భూములను ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితుడు చెవుల శ్యామయ్య తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 711/1లో ఉన్న 14 గుంటల భూమి, సర్వే నెంబర్ 713/1లో ఉన్న 23 గుంటల భూమి మొత్తం 37 గుంటల భూమిని 13 జూన్ 2022న లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. అదే రోజున ఆ భూమిని మళ్లీ రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల గ్రామానికి చెందిన కర్నే కరుణాకర్ పేరుపై రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారానికి భిక్కనూర్ మండలం రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన బోడకుంటి శ్రీధర్, కూరపాటి బాలకిషన్ ప్రధాన కారణమని చెవుల శ్యామయ్య ఆరోపించారు. శ్యామయ్య కుమారుడు రవీందర్ మాట్లాడుతూ, “మా అన్నదమ్ములు, చెల్లి, అమ్మకు తెలియకుండా మా నాన్నకు ఎస్సీ కార్పొరేషన్ లోన్ ఇప్పిస్తామని చెప్పి భిక్కనూర్ తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు విషయం తెలిసిన తర్వాత రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్‌ను ప్రశ్నించగా, 2024లో తిరిగి తమ పేరుపై భూమి రిజిస్ట్రేషన్ చేస్తానని పదిమంది సమక్షంలో బాండ్ పేపర్ రాసి



ఇచ్చాడని తెలిపారు. ఆ గడువు ముగిసిన తర్వాత మళ్లీ మరో పత్రం రాసిచ్చాడని, అనంతరం ఈ నెల 6వ తేదీన తప్పకుండా రిజిస్ట్రేషన్ చేస్తానని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపించారు. అలాగే, “తాను ఒక పత్రిక విలేకరి అని, ఎవరికి చెప్పుకుంటే చెప్పుకోండి” అంటూ తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని రవీందర్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు, భిక్కనూర్ తహసిల్దార్ స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది.

# ఏఐయుకెఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## ఏఐయుకెఎస్ - మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ

సిరికొండ, బతుకమ్మ :11,12, 13 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ పిలుపునిచ్చారు. మండలం లోని గడ్కోల్ గ్రామంలో శనివారం ఏఐయుకెఎస్ జాతీయ మహాసభల పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనాడు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ కేంద్ర ప్రభుత్వం రాష్ట ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక సామ్రాజ్యంవాద. కర్పొరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదన్నారు.రైతులకు లాభం మాట ఏమోగానీ సాగు అంటేనే విరక్తి కలిగే పరిస్థితులు నెలకొన్నాయన్నారు . పంటలు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగాయని, గిట్టుబాటు ధరలు లభించడం లేదని, శ్రమకు తగ్గిట్టుగా ఆదాయం రావటం లేదన్నారు. అప్పులు తీరే దారి లేక సాగును విడవటమో. ఆత్మహత్యలకు పాల్పడటమో జరుగుతున్నది ఈ బాదకరమైన విషయం. గ్రామాలు వేలవేల బోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం ఇతర పేదలను కలుపు కొని సమైక్యంగా ఉద్యమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఇలాంటి పోరాటాలతోనే పాలకుల రైతు వ్యతిరేక విధానాలను కార్పొరేట్ దోపిడీని తిప్పి కొట్టగలం అందుకే ఇలాంటి పరిస్థితుల్లో అఖిలభారత మహా రైతు ప్రదర్శన మహాసభలకు దేశంలోని అనేక రాష్ట్రాల రైతు



నాయకులు పాలొననున్నరన్నారు. మనం కూడా చైతన్యంతో పాల్గొని సంగటిత శక్తిని చాటుకుందాం రైతులు ఇతర పేదలు అభిమానులు పాలొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకెఎస్) జిల్లా ప్రధానకార్యదర్శి బి బాబన్న, జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా కోశాధికారి ఎం లింబాద్రి, జిల్లా నాయకులు ఎం నరాగగౌడ్, బి సర్పంచ్ సాయిలు, వెల్డింగ్ రాజు, ఇస్త్రీ గంగారాం, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు బి కిశోర్, ఎం సాయిరెడ్డి, ఎస్ కిశోర్, కె ఆశిస్ తదితరులు పాల్గొన్నారు.

## భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీరామ్ వెంకటేష్



భిక్కనూరు, బతుకమ్మ : భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీరామ్ వెంకటేష్ నియమతులయ్యారు. ఈ మేరకు ఆయనకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. యువజన కాంగ్రెస్ విభాగానికి ప్రతిష్టం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకటేష్ కు సూచించారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి బాధ్యతలు అప్పగించినందుకు శ్రీరామ్ వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. నియామకానికి పూర్తిస్థాయిలో సహకారం అందించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అలాగే తన నియామకంలో కీలకపాత్ర పోషించి మద్దతుగా నిలిచిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చీతా ఫోర్స్ మెరుపు దాడిలో 30 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



బోధన్, బతుకమ్మ :బోధన్ మండలంలో ని ఆచన్ పల్లి గ్రామంలో చీతా ఫోర్స్ నిర్వహించిన మెరుపు దాడుల్లో రూ.30 లక్షల విలువ ఉన్న గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. శనివారం సీపీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్ చార్జి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో హెచ్కెజిఎన్ షాప్ డంప్‌తో పాటు హెచ్కెజిఎన్ మటన్ షాప్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గుట్కా సరుకుల అంచనా విలువ సుమారు రూ.30 లక్షలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, నిల్వలు, రవాణాపై పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించినట్లు తెలిపారు.




## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్ బాలయ్య



ఇందల్ వాయి, బతుకమ్మ:ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందల్ వాయి మండల తహసీల్దార్ బాలయ్య శనివారం స్టేషన్ తాండ, జికే తండా, డొంకల్ గ్రామాలలో జరుగుతున్న ప్యాడి, కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఇన్ చారులు చూసుకోవాలని సూచించారు. లారీల కొరత ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎండలు ఎక్కువ ఉన్నందున రైతులు కొనుగోలు కేంద్రాలలో జాగ్రత్తగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో నీరు, నీడ తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బిలి చెరువులో పడి ఒకరు మృతి



భిక్కనూరు, బతుకమ్మ :తల్లి మందలించిందని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే జిల్లెల్ల బాపురెడ్డి (25) వరి ధాన్యం ఆరబెట్టి విషయంలో తల్లితో గొడవపడి నీకు పనిచేయడం చేతకాదని తల్లి మందలించగా, కోపంతో ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయాడు. రాత్రి ఎంత వెతికినా దొరకలేదు. శనివారం ఉదయం గ్రామ శివారులో బొబ్బిలి చెరువులో అతడి మృతదేహం లభించింది. ఈ సంఘటన తెలుసుకున్న భిక్కనూరు పోలీసులు డెడ్ బాడీని బయటకు తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి మృతదేహం తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## అమరవీరుల స్ఫూర్తి వారోత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలి




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “మేడే” అమరవీరుల స్ఫూర్తి వారోత్సవాల ముగింపు సభ మే 10 న ఉదయం 11 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో జరగనుందని బీఎల్ టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా కార్మిక వర్గ హక్కులు, సామాజిక న్యాయం, కార్మిక ఉద్యమాల చరిత్ర, మేడే అమరవీరుల త్యాగస్ఫూర్తి వంటి అంశాలపై వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు ప్రసంగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మే 1 నుండి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా “మేడే” వారోత్సవాలను నిర్వహిస్తున్న బిఎల్ టియు, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఈ ముగింపు సభకు కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మీడియా ప్రతినిధులు కవరేజ్ చేయాలని బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ విజ్ఞప్తి చేశారు. “జై భీమ్ -- లాల్ సలాం” నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 3510 కేసులు

### 508 మందికి జైలు శిక్ష

కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లాలో ఈ సంవత్సరం డ్రంక్ అండ్ డ్రైవ్ లో 3510 కేసులు నమోదు అయినట్టు కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు. వీరిలో 508 మందికి వారం రోజుల జైలు శిక్ష విధించారని, మిగిలిన వారికి రూ.42.01 లక్షల జరిమానా విధించారని ఆయనన్నారు. ఈ సందర్భంగా ఆయన వాహనాదారులకు మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై శిక్షలు కఠినంగా ఉంటాయని పేర్కొన్నారు.